

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 212 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 10 డిసెంబర్ 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




# విందిస్తాం ఓటేయండీ

హైదరాబాద్‌లో ఉంటున్న ఓటర్లకు ఇక్కడే దావత్‌లు

పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు అభ్యర్థుల గాలాలు

పట్టణాల్లో నివాసముంటున్న గ్రామ ప్రజలకు దావత్‌లు

నగరానికీ వ్యాపిస్తున్న పంచాయతీ ఎన్నికల తాకిడి

హైదరాబాద్

పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. తొలి దశ ఎన్నికలు గురువారం జరగనుండటంతో మంగళవారం సాయంత్రానికే ప్రచారం ముగిసింది. దీంతో బరిలో నిలిచిన వారు ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. ఖర్చులకు వెనకాడకుండా, గెలుపే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. ఎక్కువగా ఉపాధి నిమిత్తం పట్టణాల్లో నివసించే ఓటర్ల చెంతకు అభ్యర్థులే - మిగతా3లో

## స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధించేలా

# విజన్ డాక్యుమెంట్



- మారుమూల గ్రామంలోని రైతు కుటుంబం నుంచి నేను వచ్చాను
- గ్రామీణ కుటుంబం నుంచి వచ్చిన నాకు పేదలు, రైతుల సమస్యలు బాగా తెలుసు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రికార్డుస్థాయిలో ఒప్పందాలు
- భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి
- సమాజంలో ఉన్న వివక్షత నిర్మూలన తమ ప్రభుత్వ లక్ష్యం
- విజన్-2047 డాక్యుమెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

ఫ్యూచర్‌సిటీ

సమాజంలో ఉన్న వివక్షత నిర్మూలన తమ ప్రభుత్వ లక్ష్యం అని.. విద్య మీద ఖర్చు చేసేది వ్యయంగా కాకుండా పెట్టుబడిగా చూస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్ పేటలో మంగళవారం జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. తెలంగాణ చైతన్యవంతమైన నేల అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధించేలా 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్ రూపొందించినట్లు తెలిపారు. గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకలో ప్రసంగిస్తూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు వెల్లడించారు. అన్ని వర్గాలవారిని సంప్రదించి - మిగతా3లో



# 'ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది

- ఆరెస్సెస్ ఆధిపత్యం చెలాయిస్తోంది
- ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదు
- దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారు
- లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



# అమిత్ షా వర్సెస్ ఖర్గే

- వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం
- పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందే మాతరంపై చర్చ
- వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!
- దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన
- "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే"

## ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో

# కొనసాగాల్సిందే



- బెంగాల్‌లో బీఎల్ఓలకు బెదిరింపులు... ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- అధికారులకు బెదిరింపులు రావడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి మార్గాలు చూడాలని సూచన

## మిమ్మల్ని నిరాశపరిచాం... క్షమాపణలు కోరుతున్నా

- ఎక్స్ వేదికగా వీడియోను విడుదల చేసిన సీఈవో
- సర్వీసుల రద్దు కొనసాగుతున్నప్పటికీ పరిస్థితులు గాడిన పడుతున్నాయని వెల్లడి
- సంక్షోభం కారణంగా వేలాదిమంది ప్రయాణాలు కొనసాగించలేకపోయారని ఆవేదన




## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

- 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే అంటే 1980లో సోనియా గాంధీ ఓటు హక్కు
- మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిందని ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ పిటిషన్



## ఫ్యూచర్ సిటీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి

# అన్ని సౌకర్యాలు

- గ్లోబల్ సమిట్‌తో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పలువురు సినీ ప్రముఖులు
- చర్చలో పాల్గొన్న అల్లు అరవింద్, సురేశ్‌బాబు, దిల్‌రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి
- చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్న సీఎం
- స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి



హైదరాబాద్

భారత్ ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సెషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నటులు జెనీలియా, అక్కినేని అమల, డైరెక్టర్ రాహుల్‌ల రవిచంద్రన్, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి - మిగతా3లో



## నిబంధనలు జనజీవితాలకు భారంగా కాకూడదు

- కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలి
- మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదు
- ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

## కేసీఆర్ అంటే పోరాటం..

# రేవంత్ అంటే వెన్నుపోటు

'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు

నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం

నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు

డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు.

హైదరాబాద్

కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్ను పోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా - మిగతా3లో



# నిబంధనలు జనజీవితాలకు భారంగా కాకూడదు



కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.
బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలనే అభిప్రాయాన్ని నరేంద్రమోదీ వ్యక్తం చేశారన్నారు.

**షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖ**

విమాన పైలట్ల పనిగంటలపై పరిమితులను విధిస్తూ గత సంవత్సరం కొన్ని నూతన మార్గదర్శకాలను డీజీసీఏ జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చేందుకు అన్ని విమానయాన సంస్థలకు నిర్దిష్ట గడువును ఇచ్చింది. అయితే ఈ గడువులోగా మార్గదర్శకాల మేరకు సంస్థాగత ఏర్పాట్లను ఇండిగో ఎయిర్ లైన్స్ చేసుకోలేకపోయింది. ఈనేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు వందలాది విమానాలను ఇండిగో రద్దు చేసుకుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిపై ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, సీఓఓ ఇసిడ్రె పోర్క్వెరస్‌లకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు ఎందుకు రద్దు అవుతున్నాయి అనే దానిపై వివరణ ఇవ్వమని ఆ నోటీసుల్లో కోరారు. దీనికి బదులిస్తూ సోమవారం రోజు కేంద్ర ప్రభుత్వానికి ఇండిగో ఓ లేఖను పంపింది. ఇందులో పలు కీలకమైన అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. దీనిపై చర్చించి, ఇండిగో సంక్షోభానికి త్వరితగతిన ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు తాజాగా మంగళవారం రోజు అత్యున్నత స్థాయి సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ, విమానయాన సంస్థలు, డీజీసీఏ, ఇతర అనుబంధ విభాగాల సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

**ఇండిగోకు డీజీసీఏ కఠిన ఆదేశాలు**

మరోవైపు ఇండిగోకు డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. సకాలంలో విమాన సర్వీసులను అందించడంలో విఫలమైనందున, విమాన సర్వీసుల సంఖ్యను 5 శాతం మేర తగ్గించాలని ఇండిగోకు నిర్దేశించింది. విమానయాన సేవల అన్ని విభాగాల్లో సర్వీసులు సకాలంలో అందుబాటులో ఉండేలా సమీక్షించుకోవాలని, తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించింది. ఒక రూట్‌లో ఒకే విమానంతో విమాన సర్వీసులను నడిపే పద్ధతిని ఆపాలని ఇండిగోను డీజీసీఏ హెచ్చరించింది. విమాన సర్వీసుల రద్దుకు దారితీసే పద్ధతులను పాటించడాన్ని ఆపాల్సిందే అని తేల్చి చెప్పింది. విమాన సర్వీసుల రివైజ్డ్ షెడ్యూళ్ల సమాచారాన్ని గురువారం సాయంత్రం 5 గంటల్లోగా తమకు సమర్పించాలని ఇండిగోను కోరింది. మొత్తంమీద ఇండిగో సంక్షోభం గురించి నేరుగా ప్రస్తావించకుండానే, ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రధాని సూచన మేరకు విమానయాన రంగానికి సంబంధించిన నిబంధనలను సరళతరం చేస్తూ ఏదైనా నిర్ణయం వెలువడుతుందా ? లేదా ? అనేది వేచిచూడాలి.

# ‘ఈసీ’ని కేంద్రం కబ్జా చేసింది




ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కేంద్రం కబ్జా చేసిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు. దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సంస్కరణల అంశంపై లోక్‌సభలో ఆయన ప్రసంగిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో వివరించారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు.
ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?
సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలు! నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. దేశంలోని వ్యవస్థలన్నింటిపైనా ఆధిపత్యం చెలాయిస్తోందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ హత్య తర్వాత దేశంలోని సంస్థాగత చట్టాన్ని స్వాధీనం చేసుకునే ప్రాజెక్ట్?ను ఆరెస్సెస్ చేపట్టిందని రాహుల్ అన్నారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్న రాహుల్, సమానత్వ భారతం కోసం తపించిన జాతిపితను హత్య చేశారని వ్యాఖ్యానించారు. దేశంలోని వైవిధ్యాన్ని ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్‌కు నచ్చని నిజాలను క్రమానుగతంగా ప్రజలకు దూరం చేస్తున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందన్నారు. దేశంలోని వ్యవస్థలన్నిటిపైనా ఆధిపత్యం చూపిస్తోందని విమర్శించారు.

**150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమే భారత్?**

ఈసీ, ఈడీ, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కేంద్రం కబ్జా చేసిందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలను నిర్వహిస్తోందని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ గెలిచిన అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను బయటపెట్టామని రాహుల్ గాంధీ చెప్పారు. వారి స్వార్థం కోసం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించేలా కేంద్రం చట్టాలను తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధిచిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. హరియాణా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన మోడల్‌కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని ఆయన మళ్లీ గుర్తు చేశారు. మన దేశం 150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమన్న రాహుల్, దాన్ని ఓట్లతో కలిపి అల్లారని చెప్పుకొచ్చారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఈసీని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఈసీ ఎంపిక ప్యానల్ నుంచి సీజేఐను తొలగించారని వివరించారు.

# అమిత్ షా వర్సెస్ ఖర్గే





పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు.

**వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!**

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. “ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే” అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

**ప్రతిపక్ష విమర్శలకు సమాధానం**

ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతి పక్షాలపై స్పందిస్తూ, “ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు” అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

**బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు: ఖర్గే విమర్శలు**

ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. “1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే” అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

**లోక్‌సభలో 12 గంటలపాటు సాగిన చర్చ**

వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్‌సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.

**వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం**

1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి.
18వ లోక్‌సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్‌లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు ఇచ్చింది 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే అంటే 1980 లో సోనియా గాంధీ ఓటు హక్కు పొందారని మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిన ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం చెప్పాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది. సోనియా గాంధీతోపాటూ ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది.సోనియాగాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ ఏడాది సెప్టెంబర్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు సరైన ఆధారాలు లేవని ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో కోర్టు తీర్పును సవాల్ చేస్తూ న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పౌరసత్వం రాకముందే ఓటర్ల జాబితాలో పేరు ఉండటంపై వివరణ ఇవ్వాలని సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు పంపింది. అనంతరం కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది (2026) జనవరి 6కు వాయిదా వేసింది.ఇటలీలో జన్మించిన సోనియా గాంధీ 1968లో రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని అధికారికంగా స్వీకరించారు. అయితే, పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఉంది. అయితే, ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరైంది.

## మిమ్మల్ని నిరాశపరిచాం...
## క్షమాపణలు కోరుతున్నా



ప్రయాణికులను తీవ్రంగా నిరాశపరిచినందుకు క్షమాపణలు కోరుతున్నామని ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ఇండిగో కొన్ని రోజులుగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. సర్వీసుల రద్దు ఈ రోజు కూడా కొనసాగినప్పటికీ, పరిస్థితులు గాడిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంక్షోభంపై సీఈవో స్పందించారు. సంక్షోభం తర్వాత ఇండిగో మళ్లీ తన కాళ్లపై నిలబడిందని ఆయన తెలిపారు. తమ వైఫల్యం కారణంగా ప్రయాణికులను తీవ్రంగా నిరాశపరిచినందుకు చింతిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ కారణాలతో ప్రయాణాలు చేస్తుంటారని, సంక్షోభం కారణంగా వేలాది మంది తమ ప్రయాణాలను కొనసాగించలేకపోయారని, ఇందుకు హృదయపూర్వక క్షమాపణలు కోరుతున్నానని పేర్కొన్నారు.లక్షలాది మంది ప్రయాణికులు రిఫండ్లను పొందినట్లు గుర్తుచేశారు. మిగిలిన ప్రయాణికులకు కూడా రిఫండ్ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన వారి లగేజీని ఇంటి వద్దకు చేర్చామని అన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. నిన్నటి నుంచి వందకు పైగా గమ్యస్థానాలకు ఇండిగో సర్వీసులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రభుత్వానికి తమ సహకారం అందిస్తున్నామని అన్నారు. తాము విమానాల రద్దును నివారించలేకపోయామని, తమ ఇండిగో బృందం కష్టపడి పని చేస్తుందని హామీ ఇస్తున్నామని అన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం తమ ముఖ్య ప్రాధాన్యత అని అన్నారు. సంక్షోభం ఉన్నప్పటికీ తమ సేవలను వినియోగించుకుంటున్నారని, విమానాలను బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. ఇది తమకు ప్రోత్సాహకరంగా ఉందని, తాము తప్పుల నుంచి పాఠాలను నేర్చుకున్నామని అన్నారు. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో అధ్యయనం చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో కొనసాగాల్సిందే

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రతి రాష్ట్రం తప్పనిసరిగా కొనసాగించాల్సిందేనని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో, ఆ సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ నిర్వహణలో ఎదురవుతోన్న పరిస్థితులను పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. పిటిషన్లపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన బీఎల్ఓ (బూత్ లెవల్ అధికారులు), ఇతర అధికారులకు బెదిరింపులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, వీటిని తమ దృష్టికి తీసుకురావాలని లేకపోతే గందరగోళ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. బీఎల్ఓలకు బెదిరింపులు వస్తే, ఎస్ఐఆర్ ప్రక్రియలో అంతరాయాలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వారి భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి పరిష్కార మార్గాలను అనుసరించాలని సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడినా అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటున్నామని ఎన్నికల సంఘం కోర్టుకు తెలియజేసింది.

**పోలీసులను వాడతాం!**

రాకేశ్ ద్వివేదీ తన వాదనలు వినిపిస్తూ, ‘పరిస్థితి మరింత తీవ్రమైతే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని పోలీసులను తమ డిప్యుటేషన్ కిందకు తీసుకురావడం తప్ప ఈసీకి మరో మార్గం లేదని’ అన్నారు. అయితే ‘ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు పోలీసులను ఈసీ తన అధికార పరిధిలోకి తీసుకోలేదని’ జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు. దీనితో ‘ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, ఇతర అధికారులను బెదిరింపులకు గురిచేసినప్పుడు, అలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎలక్షన్ కమిషన్?కు అన్ని రాజ్యాంగ అధికారాలు ఉన్నాయని’ రాకేశ్ ద్వివేది అన్నారు. ‘ఎలాగైనా పరిస్థితులను చక్కదిద్దండి లేకపోతే అది అరాచకానికి దారితీస్తుంది. ఇది తీవ్రమైన సమస్య’ అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఇక బంగాల్‌లో తీవ్ర ఒత్తిడికి గురికావడం వల్లే బీఎల్ఓలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే వాదనను రాకేశ్ ద్వివేదీ తోసిపుచ్చారు. బీఎల్ఓలు ఒత్తిడికి గురవుతున్నారనే ప్రశ్నే లేదని పేర్కొన్నారు. ఎందుకంటే బీఎల్ఓలు రోజుకు 6 లేదా 7 ఇళ్లను, 30 నుంచి 35 మంది ఓటర్ల వివరాలను మాత్రమే తీసుకుంటారని చెప్పారు. దీనితో “బీఎల్ఓలు చేసేది డెస్క్ పని కాదు. వాళ్లు ఇంటింటికీ వెళ్లి, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నింపాల్సి ఉంటుంది. ఆపై దానిని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇది పైకి కనిపించేంత సులభమైన పనికాదు” అని జస్టిస్ బాగ్చి అన్నారు. ఇక పిటిషనర్ సనాతని సంసద్, ఇతరుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వి.గిరి తన వాదనలు వినిపిస్తూ, ఎస్ఐఆర్ పని చేస్తున్న బీఎల్ఓలను, ఇతర అధికారులను హింసిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాదు వారిని రక్షించాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ





**స్వామియే శరణమయ్యప్ప..హరి హరి వాసనే..**
**పూజలో పాల్గొన్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్09(సూర్యరేఖ)**అయ్యప్పస్వామి కరుణ,కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఆయన నివాసంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప..హరి హరి వాసనే.శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి మార్మోగింది.ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా..దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు.అనంతరం అయ్యప్పస్వామికి 18రకాల అభిషేకాలు,36 రకాల కలశపూజ నైవేద్యం మహాహారతి అనంతరం18 మెట్ల పడిని వెలిగించారు.పూజా కార్యక్రమాలకు పెద్దసంఖ్యలో అయ్యప్పస్వాములు తరలివచ్చారు. అయ్యప్పస్వామి భక్తి పాటలు,గీతాను ఆలపించారు ఈ సందర్భంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వివిధ రకాలపూలతో అందంగా అలంకరించిన మండపంపై అయ్యప్ప స్వామితో పాటు కుమారస్వామి,గణేష్ ప్రతిమలు చూడముచ్చటగా కనిపించాయి.అయ్యప్ప స్వామి మహా పడిపూజ అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధించేలా విజన్ డాక్యుమెంట్

**-మొదటిపేజీ తరువాయి**

పేదలు, రైతులు, వ్యాపారులు, యువతకు అభివృద్ధి ఫలాలు దక్కేలా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ఆనంద్ మహీంద్ర, చిరంజీవి, దువ్వూరి సుబ్బారావు పాల్గొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రికార్డుస్థాయిలో ఒప్పందాలు జరిగాయి. సమిట్ రెండురోజుల్లో కలిపి మొత్తం రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు వివిధ కంపెనీలు, పరిశ్రమలు ప్రభుత్వంలో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. ఇప్పటి వరకు రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.

భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి : రాష్ట్రంలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్? బయోటెక్? ఇంటర్నేషనల్? సంస్థ ముందుకు వచ్చింది. కాంట్రాక్ట్? రీసెర్చ్?, డెవలప్?మెంట్? అండ్? మ్యానుఫ్యాక్చరింగ్? ఆర్గనైజేషన్?(సీఆర్?డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

**ఇప్పటివరకూ రూ.2.96 లక్షల కోట్ల ఒప్పందాలు**



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు ఇప్పటివరకు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్ ఇండియా పెట్టనుంది.

ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డిని అరబిందో, భారత్ బయోటెక్ ప్రతినిధులు కలిశారు. అలాగే హెటెరో, ఎంఎస్ఎన్ ఫార్మా ప్రతినిధులు కలిశారు. ఈ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.

**పలు కంపెనీలు, పరిశ్రమలతో ఒప్పందాల వివరాలు ఇవే :**

ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం
ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందం
రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో జేసీకే ఇన్‌ఫ్రా ఒప్పందం
మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు
50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వైలోన్ నెక్సస్ ఒప్పందం
హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం
రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్
ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ యూనిట్లు ఏర్పాటు చేయనున్న హెటెరో గ్రూప్
రాష్ట్రంలో రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న అరబిందో ఫార్మా
పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యూల్స్ ఇండియా
వ్యాక్సిన్, ఆర్‌అండ్‌డీ, సీడీఎంవో విస్తరణకు బయోలాజికల్-ఈ ఒప్పందం
రెండోరోజు పర్యాటకరంగంలో రూ.11,395 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

## మీరు ఊరికి వస్తే చాలు, మిగతావన్నీ మేము చూసుకుంటాం

# ఓటర్ల ప్రసన్నం కోసం కాసుల వర్షం

పల్లెల్లో స్థానిక పోరు వేడి ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. ఏ గ్రామంలో చూసిన ఎన్నికల గురించే చర్చ నడుస్తోంది. అభ్యర్థులు నువ్వానేనా అన్నట్లు ప్రచారాన్ని సాగిస్తున్నారు. మొదటి విడత ప్రచారానికి ఇవాళ ఒక్కరోజే సమయం ఉండటంతో అభ్యర్థులు ప్రచారాన్ని జోరందుకున్నారు. ఈ జోరు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో కొనసాగుతోంది. ఏకగ్రీవాలు మినహా మిగతా చోట్ల పోలింగ్? గురువారం జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం నుంచి ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఓటరును ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధిరీత్యా వలస వెళ్లిన ఓటర్లపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు. అలాంటి వారిని పోలింగ్? కేంద్రాల వరకు రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేకంగా రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. మీరు ఊరికి వస్తే చాలు, మిగతావన్నీ మేం చూసుకుంటాం అనే హామీ వారికి ఇస్తున్నారు.

మొదటి విడత ఎన్నికలు జరిగే ఏ పల్లెకి వెళ్లిన పట్టణాల్లో ఉన్న మనవాళ్లు ఎప్పుడొస్తున్నారు? అనే ప్రశ్నలు, చర్చనే జరుగుతోంది. అభ్యర్థులు తమ అనుచరులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామం నుంచి పట్టణాలకు వెళ్లినవారి జాబితాలు రూపొందిస్తున్నారు. ఫోన్?నంబర్లు సేకరించి సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్లను ప్రసన్నం చేసుకుని వారిని పలకరించే పనిలో పడ్డారు.

దూర ప్రాంతాల్లో ఉన్నవారు సొంత ఖర్చులతో రావడానికి వెనకాడతారని భావించి అభ్యర్థులు వారికి అదిరిపోయే ఆఫర్లు ఇస్తున్నారు. ప్రాంతాల ప్రకారం ప్రైవేటు బస్సులు, కార్లను ఏర్పాటు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రయాణానికి అయ్యే మొత్తంతో పాటు దారి ఖర్చులను భరిస్తున్నారు. ఊరికొచ్చిన ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు.

కొణిజర్ల మండలంలోని ఓ గ్రామ పంచాయతీ నుంచి ఎక్కువ మంది ఉపాధి కోసం వివిధ పట్టణాలు, నగరాలకు వలస వెళ్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ మొత్తం 1,124 మంది ఓటర్లకు గాను 250 మంది ఇతర ప్రాంతాల్లో ఉన్నట్లు అభ్యర్థులు గుర్తించారు. వలస వెళ్లిన ఓటర్లు ఎటువైపు మళ్లితే వారు విజయం సాధించే అవకాశమే ఎక్కువగా ఉంది. అందుకే అలాంటి ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు అభ్యర్థులు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నారు.

పోలింగ్? రోజు కంటే ముందే ఊరికొచ్చేలా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. ఓటు మన ఊరికి, అభివృద్ధి మీ ఇంటికి అనే నినాదంతో పట్టణాల్లో ఉంటున్న




ఓటర్లను వారు ప్రసన్నం చేసుకుంటున్నారు.

కొన్నిచోట్ల ప్రచారం, అనుచర గణం, గ్రామంలోని ఓటర్లకు అయ్యే ఖర్చు కన్నా ఇతర ప్రాంతాల నుంచి ఓటర్లను స్వస్థలాలకు రప్పించేందుకే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తుండటం ఇక్కడ గమనార్హం.

మరికొన్ని ప్రాంతాల్లో విభిన్న రీతుల్లో అభ్యర్థులు ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఓటర్లను వివిధ ప్రాంతాల నుంచి రప్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు. వారి గురించి ప్రత్యేకంగా అభ్యర్థులు వారికి నమ్మకమైన మనుషులను పట్టణాలకు పంపించి అక్కడి వారిని తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఫ్యూచర్ సిటీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని సౌకర్యాలు

**-మొదటిపేజీ తరువాయి**

కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని సినీ ప్రముఖులకు వివరించారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని వారికి సీఎం సూచించారు. స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు అగ్ర కథానాయకుడు చిరంజీవి కలిశారు. ఆయన గ్లోబల్ సమిట్ వద్దకు హెలికాప్టర్‌లో వచ్చారు.

ఫిల్మ్ స్టూడియో నిర్మాణం : ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ముందుకు వచ్చారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రపంచస్థాయి సినిమా స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చలు జరిపారని వెల్లడించారు. ఆలోచనలు, ఆవిష్కరణలతో వచ్చేవారిని తెలంగాణ ప్రభుత్వం సాదరంగా ఆహ్వానిస్తోందన్న మంత్రి కోమటిరెడ్డి చిత్ర పరిశ్రమ గురించి చర్చించేందుకు వచ్చిన సినీ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు.

**సీఎం బీజీ బీజీగా**

గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు రికార్డుస్థాయిలో ఒప్పందాలు కుదురుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వంతో వివిధ కంపెనీలు, పరిశ్రమలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు అమితాసక్తిని చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు.

భారీ స్థాయిలో రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్
రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా సంస్థ
పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా కంపెనీ

భారత్ బయోటెక్ పెట్టుబడి : తెలంగాణలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడిని పెట్టబోతుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఎమ్?ఓయూ కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది.

## కేసీఆర్ అంటే పోరాటం.. రేవంత్ అంటే వెన్నుపోటు

**-మొదటిపేజీ తరువాయి**

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి.

నిమ్స్‌లో కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష దేశారు. కేసీఆర్ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా?. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా?. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం. దీక్ష లేకపోతే తెలంగాణ ప్రకటనే రాదు. ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, దీక్ష ఫలితం. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం. రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం. రాజీనామాలు చేయాలంటే జీరాక్స్‌లు ఇచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి. జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అని రైఫిల్ పట్టుకున్న వ్యక్తి రేవంత్. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు.

ఈ రోజు తెలంగాణ తల్లిని మారుస్తున్నారు. రేవంత్ సృష్టించిన తల్లిని పెడుతున్నారు. తెలంగాణ ఉద్యమం, భావోద్వేగాల మధ్య పుట్టిన తల్లి తెలంగాణ తల్లి. తెలంగాణ తల్లిని ఊరూరా ప్రజలే పెట్టుకున్నారు. తెలంగాన ఉద్యమంలో పుట్టిన తల్లిని మార్చే హక్కు రేవంత్‌కు లేదు. రేవంత్ తెలంగాణ ప్రజల తలరాతలు మారుస్తా అన్నాడు. ప్రజల తలరాతలు మార్చలేదు కానీ, తెలంగాణ తల్లిని మాత్రం మార్చాడు. ఎరువులు, విత్తనాల కొరత సృష్టించాడు. ధరలు పెంచాడు. రైతుబంధు ఎగ్గొట్టాడు. రైతుబీమాకు డబ్బులు కట్టలేదు. మహిళలను ఆగం చేశాడు. రాష్ట్రాన్ని ఆగం చేశాడు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడు. రవీంద్రభారతి అవార్డుల కంటే రామోజీ ఫిలింసిటీ అవార్డు గొప్పదని అంటున్నాడు. రవీంద్రభారతిలో దాశరథి, కాళోజీ, గద్దరన్న అవార్డులు ఇస్తారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి. హైదరాబాద్‌కు ట్రంప్ రోడ్డు అని పేరు పెడుతాడంటా. తెలుగు పిల్లలను జైళ్లలో వేసినందు ట్రంప్ పేరు పెడతావా?. మన దేశాన్ని ఇబ్బంది పెట్టి వ్యాపార సంస్థలు మూతపడి, పిల్లల ఉద్యోగాలు ఊడగొట్టినందుకు ట్రంప్ పేరు పెడుతావా?. హైదరాబాద్ పిల్లలు ఉద్యోగాలు రాక అమెరికాలో నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు ట్రంప్ ఫీజులు పెంచారు. రేవంత్ రెడ్డి నాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. 500 మంది పిల్లల చావుకు కారణం సోనియా అన్నాడు. అప్పుడు బలిదేవత.. ఇప్పుడు దేవత అంటున్నాడు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణను వెనక్కి తీసుకున్నందుకు డిెబర్ 23న తెలంగాణ విద్రోహ దినం జరుపుకోవాలి' అని హరీశ్ రావు విమర్శించారు.

## విందిస్తాం ఓటేయండీ

**-మొదటిపేజీ తరువాయి**

స్వయంగా వెళ్లి విందులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం ఏకంగా మినీ ఫంక్షన్? హాళ్లు, కమ్యూనిటీ భవనాలను వినియోగిస్తున్నారు. గ్రామానికి వచ్చి ఓటు వేసి, తిరిగి రావడానికి అయ్యే ఖర్చులను కూడా డిజిటల్ రూపంలో ఓటర్లకు చెల్లిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలోని ఓ పల్లెలో మొత్తం 1,214 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు 600 మంది హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నారు. ఈ ఓటర్ల నమ్మకాన్ని కూడగట్టుకునేందుకు సర్పంచ్? బరిలో నిలిచిన ఓ అభ్యర్థి శనివారం రాత్రి హైదరాబాద్?లోనే విందుకు ఏర్పాటు చేశారు. చండూరు మండలంలోని ఓ గ్రామ సర్పంచి అభ్యర్థి కూడా మూడు రోజుల క్రితం హయత్‌నగర్‌లో తమ ఊరి ఓటర్లకు మటన్, చికెన్, మందుతో దావత్ ఇచ్చాడు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో : ఈ దావత్?ల సందడి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లోని చాలామంది హయత్?నగర్ నుంచి దిల్?సుఖ్?నగర్ వరకు నివాసం ఉంటున్నారు. భువనగిరి వాసులు వరంగల్ హైవే వెంట ఉప్పల్, హబ్సిగూడ ఏరియాల్లో ఉన్నారు. అలాగే దేవరకొండకు చెందిన ఓటర్లు నాగార్జున సాగర్ హైవే వెంట బీఎన్?రెడ్డి ప్రాంతంలో ఎక్కువగా నివసిస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో ఈ దావత్?లు జోరుగా సాగుతున్నాయి.

గ్రామాల్లో సరైన ఉపాధి లేక ఎంతో మంది ప్రజలు హైదరాబాద్?కి వలస వస్తుంటారు. వారిలో ఎక్కువమంది తమ ఓటు హక్కును సొంత గ్రామాల్లోనే కలిగి ఉంటారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకమే కావడంతో, అభ్యర్థులు ఎవ్వరినీ వదిలి పెట్టకుండా, నగరానికి వచ్చి ఓటర్లతో సంప్రదింపులు జరిపి, విందులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పంచాయతీ ఎన్నికల సందడి హైదరాబాద్? నగరానికీ వ్యాపించింది.

గతంలో ఎంపీగా పోటీ, ఇప్పుడు వార్డు సభ్యుడి కోసం : ఈ అభ్యర్థి ఒకసారి పార్లమెంట్? నియోజక వర్గ స్థానానికీ, రెండు సార్లు అసెంబ్లీ శాసన సభ్యుడిగా పోటీ చేసిన నాయకుడు. కానీ, ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేస్తుండటం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. వరంగల్ జిల్లాలోని సంగెం మండలంలోని వంజరుపల్లికి చెందిన మోర్తాల చందర్?రావు 2004లో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా, 2008లో శాయంపేట, 2009లో పరకాల శాసన సభ నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో వంజరుపల్లిలో సర్పంచ్ స్థానాన్ని ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించగా, ఈ వర్గానికి చెందిన వారు గ్రామంలో ఎవరూ లేకపోవడంతో చందర్?రావు వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్నారు. గెలిస్తే ఉప సర్పంచి పదవి పొంది గ్రామాన్ని పాలించవచ్చనే లక్ష్యంతో ఆయన వార్డు సభ్యుడిగా పోటీలో నిలిచారు.

# ఆర్.వెంకటాపూర్‌లో స్వతంత్ర అభ్యర్థి ఉమా సంజీవరెడ్డి అభివృద్ధి హామీలతో ప్రజల్లో ఆకర్షణ





**రామాయంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఉమాసంజీవరెడ్డి ప్రచారం ఊపందుకుంది.ఇంటింటా తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ,అభివృద్ధినే తన ఏకైక అజెండాగా ప్రకటించారు."గ్రామ సేవే నా ధర్మం, పలకరిస్త అభివృద్ధే నా లక్ష్యం"అని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలోని బీడీ కార్మికులు,నిరుపేదలు, వితంతువులు,వృద్ధులకు ప్రభుత్వ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శకంగా అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,త్రాగునీటి సరఫరా,మినీ వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తానని వివరించారు.ఆలయాల అభివృద్ధిలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపనున్నట్లు ఉమాసంజీవరెడ్డి తెలిపారు. గ్రామ దేవాలయాల అభివృద్ధి కోసం వ్యక్తిగత నిధులు వెచ్చించడానికి కూడా సిద్ధమని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను అమలు చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని స్పష్టం చేశారు."నా జీవితం సర్వస్వం ప్రజలకే అంకితం.గ్రామ అభివృద్ధి కోసం ఏదైనా చేయడానికి సిద్ధం" అని భావోద్వేగంగా వెల్లడించిన ఆయన,లేడీస్ పర్స్ గుర్తుపై తమ మద్దతు నిలబెట్టాలని గ్రామస్థులను కోరారు. అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామ రూపురేఖలను మార్చేలా పని చేస్తానని హామీ ఇచ్చారు.

# శాంతియుత ఎన్నికల ప్రక్రియ కోసం కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్.యాక్ట్ అమలు


**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల,డిసెంబర్09(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్,కమాన్ పూర్,రామగిరి, మంథని ముత్తారం మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి, జన్నారం,లక్షెట్టిపేట మండలలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలోపైన తెలిపిన మండలాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5గంటల నుండి ఫలితాలు ప్రకటించే వరకు సెక్షన్163 బి.ఎన్.ఎస్.ఎస్.యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు,గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటు చేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ఫారెస్ట్ అధికారులు,కేంద్ర బలగాలు హోమ్ గార్డులు ఎస్ పి ఓలకు మాత్రం ఈ నిషేధాలు వర్తించవని తెలిపారు. ఊరేగింపులు ర్యాలీలు సమావేశాలు చట్టపరమైన అనుమతిలేకుండా చేపట్టకూడదని పోలింగ్ కేంద్రాలకు ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సిపి స్పష్టం చేశారు.తాత్కాలిక నిర్మాణాలు అయిన షామియానాలు,పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి తప్పనిసరి అని చెప్పారు.మైకులు, లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు.ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు,ప్లకార్డులు,గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవ్యతిరేకమని పేర్కొన్నారు.

# సజావుగా గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025-మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేషెద్దుయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఎస్పి,సాధారణ,వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా,మొదటి విడత పోలింగ్ ఈనెల11న నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.రాష్ట్రంలో మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీల్లో సర్పంచులకు,27,628 వార్డులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 37562పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు అన్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 12,960 మంది, వార్డులకు 65,455 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు.ఓటరు స్లిప్పు కేవలం సమాచారం కోసమే,దీనిని గుర్తింపు పత్రంగా పరిగణించరని ఓటు వేయడానికి ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అన్నారు.ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎపిక్ కార్డు(ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు.ఆధార్ కార్డు,పాస్ పోర్ట్,డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు, బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్ (ఫోటోతో),రేషన్ కార్డు(ఫోటోతో),పట్టాదారుపాస్‌బుక్,ఉపాధి హామీ జాబ్ కార్డు,దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో), పెన్షన్ పత్రాలు,మొదలగు క్టనవి చూపించి,ఓటు వేయవచ్చని అన్నారు.పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని పోలింగ్ కేంద్రంలోపలికి మొబైల్ ఫోన్లు వధించబడదని పోలింగ్ కేంద్రానికి 100 వధించబదని మీటర్ పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు.పోలింగ్ ముగిసే సమయానికి 48గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు,పంపిణీపై నిషేధం అమలులో ఉంటుందన్నారు.పోలింగ్ ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని,ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప-సర్పంచ్ ఎన్నిక నిర్వహించబడుతుందని తెలిపారు.ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించు కోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.ఉదయం 7నుంచి మధ్యాహ్నంవం టిగంట వరకు పోలింగ్,2గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఎన్నికల కమిషనర్ సూచించారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ...మొదటి దశలో జరుగనున్న 4 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సీతాలక్ష్మీ మాట్లాడుతూ,జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరుగనున్న 4 మండలాలకు మూడవ విడత ర్యాండ మైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు తెలిపారు. శాంతియుత స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ వీడియో సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ఎస్ డీసీ రాజేందర్ గౌడ్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య,డిఆర్ డిఓ మొగులప్ప డిపిఓ సుధాకర్ రెడ్డి,ఆర్డీవో మేఘాగాంధీ,డీఏవో జాన్ సుధాకర్,ఫిషరీస్ అధికారి రహ్మాన్,పశు సంవర్ధకశాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి,డీపీ ఆర్ ఓరషీద్,తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధి,పాత్రికుయుడు ప్రవీణ్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)** కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధి,పాత్రికుయుడు ప్రవీణ్ యాదవ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ప్రవీణ్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని పలు పార్టీల నాయకులు,స్థానిక వివిధ సంఘాల ప్రతినిధులు,తాళ్లగడ్డ యువజన సంఘం ప్రతినిధులు తదితరులు మర్యాదపూర్వకంగా కలసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకంక్షాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపూర్ణ ఆయుష్షుతో జీవించాలని బర్త్ డే విషెస్ తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎంల తరలింపు



**నారాయణపేట,డిసెంబర్09(సూర్యరేఖ) :** తెలంగాణ హైదరాబాద్ సీఈఓ అనుమతితో నారాయణపేట,మక్తల్ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోల్ చేయబడిన ఈవీఎంలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలో గల సింగారం క్రాస్ రోడ్‌లోని శ్రీ దత్తా బృందావన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాంకు తరలించారు. అంతకుముందు దత్త బృందావన్ బీఈఓడీ కళాశాలలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్,శ్రీను ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే తెరిపించి లోపల ఉన్న ఈవీఎంలు,వీవీ ప్యాట్స్ లను పరిశీలించారు.అనంతరం త్రైమాసిక పరిశీలనలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును కలెక్టర్,అదనపు కలెక్టర్లు పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్రనాయక్,కలెక్టరేట్ ఏవో శ్రీధర్,నారాయణ పేట,మక్తల్ తహాశీల్దార్లు అమరేంద్ర కృష్ణ,సతీష్ కుమార్,కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయసుధ,రాణిదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో సర్పంచ్ అభ్యర్థుల లొల్లి..



**ముస్తాబాద్,డిసెంబర్10(సూర్యరేఖ)** సర్పంచ్ ఎన్నికల వేడి పల్లెల్లో తీవ్రతరంగా మారింది.నామినేషన్ వేసిన అభ్యర్థులకు మంగళవారం గుర్తులు వచ్చాయి.నేటి నుండి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఇప్పటికే ఆలస్యమైన ఎన్నికల నోటిఫికేషన్ వారం రోజుల్లో విజేతలు ఎవరన్నది బయట పడుతుంది.5 గ్రామాల్లో ఎస్సీ రిజర్వేషన్ వచ్చిన మిగతా గ్రామాల్లో బీసీ జనరల్,కొన్ని గ్రామాల్లో విజేతలు వీరే అని నిర్ణయం కాబోతోంది.రెండు గ్రామాల్లో ఏకగ్రీవం ఆయ్యే అవకాశం ఉందని అంటున్నారు.సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందే అభ్యర్థికి మొదటగా ఉండాల్సినవి ఆ గ్రామములో మంచి పేరు,పట్టు ఉండాలి,ఏ పార్టీ అయినా సరే,పార్టీతో సంబంధం లేకున్నా సరే,ఊరు మీద పట్టున్న అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని కొన్ని అంచనాలు చెబుతున్నాయి.17వ తేదీ జరిగే పోలింగులో విజేత ఎవరనేది బయట పడుతుంది.


## చందానగర్ డివిజన్‌లో ఘనంగా విజయ్ దివాస్

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో విజయ్ దివాస్ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి పార్నంది శ్రీకాంత్, వాలా హరీష్, సంగారెడ్డి, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.,తెలంగాణ తల్లి మరియు కె.సి.ఆర్ చిత్రపటలకు పాలాభిషేకం చేసి, తెలంగాణ ఏర్పాటు విజయానికి సూచికగా పింక్ బెలూన్లను గాలిలోకి ఎగురవేసారు. సామ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విజయ్ దివాస్ చరిత్రలో నిలిచిపోయే రోజు అని, కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే కేసీఆర్ 11 రోజుల దీక్ష డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని అన్నారు.

# ఉజ్జయినిలోని ఓంకారేశ్వర మండేశ్వర జ్యోతిర్లింగ దర్శనం ఒక అద్భుతం







నవరతన్ ఇండోరియా

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో షిప్రానది ఒడ్డున ఉన్న శివునికి అంకితం చేయబడిన ప్రసిద్ధ దేవాలయం ఉజ్జయినిలోని శ్రీమహాకాళేశ్వర ఆలయం అని ఇది12 జ్యోతిర్లింగాలలో ఒకటిని ఇక్కడ శివుడు"మహాకాల"రూపంలో కొలువబడతారని ప్రత్యేకించి ఉదయం జరిగే భస్మ హారతి ఈఆలయానికి ప్రాముఖ్యతను తెస్తుందిని, ఇది భారతదేశంలోని పవిత్రమైన ముక్తి స్థలాలలో ఒకటిగా పరిగణించబడుతుందని,ఉజ్జయినిలోని ఓంకారేశ్వర మండేశ్వర జ్యోతిర్లింగ దర్శనం ఒక అద్భుతం అని శ్రీపరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా తెలిపారు. నవరతన్ ఇండోరియా కుటుంభం సమేతంగా వెళ్లి ఓంకారేశ్వర మండేశ్వర జ్యోతిర్లింగను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ...ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రముఖమైనది ఈ క్షేత్రం అని,దేశంలోని శివాలయాలన్నీ ఉత్తరాభిముఖంగా ఉంటే మహాకాలుని ఆలయ ముఖద్వారం మాత్రం దక్షిణాభిముఖంగా ఉంటుందన్నారు.గర్భగుడి శ్రీచక్రయంత్రం తిరగవేసి ఉండటం మరో ప్రత్యేకత అన్నారు. 5అంతస్తుల్లో ఉన్న ఈ ఆలయంలో మహాకాళేశ్వరుడికి ప్రాత,కాలం భస్మాభిషేకం చేస్తారన్నారు.భారతదేశ ఆధ్యాత్మిక వైభవాన్ని దశదిశలా చాటేలా ఈ క్షేత్రంలో నిర్మాణాలు చేపట్టారని,ఎత్తైన శివుడి విగ్రహం తామర చెరువు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని తెలిపారు.ఇక్కడికి వచ్చే భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వం పొందడంతో పాటు ప్రకృతి ఒడిలో మైమరిచిపోయేలా క్షేత్రాన్ని తీర్చిదిద్దారని మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ కు 200 కి.మీ.దూరంలో మహాకాళేశ్వరుని ఆలయం ఉందని,కాశీ విశ్వేశ్వరనాథ్ కారిడార్ కంటే ఇది 4 రెట్లు పెద్దదని కొనియాడారు.

## హెచ్ఎంటినగర్ లో కొత్త మ్యాన్ హెూల్స్ నిర్మాణాలు పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్



**ఉప్పల్,డిసెంబర్09(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటినగర్ కాలనీలో అనేక ప్రాంతాల్లో మురుగునీటి సంబంధించిన మ్యాన్ హెూల్ లు కూలిపోయి మరమ్మత్తులకు నోచుకోలేదు. కాలనీకి జలమండలి వారు మంచినీరు బల్క్ సప్లైచేయడం మూలాన మురుగునీటి మ్యానువల్స్ కుంగిపోయాయి. కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో కేవలం మురుగునీటి పైప్ లైన్లు శుభ్రపరుస్తున్నారు. హెచ్ఎంటినగర్ వీధి నెంబర్ -7లో గత కొద్ది కాలంగా కూలిపోయిన మ్యాన్ హెూల్ వల్ల వాహనాలు అందులో పడుతున్నాయని స్థానికులు కార్పోరేటర్ కు ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ జలమండలి అధికారులతో మాట్లాడి కూలిపోయిన మ్యాన్ హెూల్ స్థానంలో కొత్త మ్యాన్ హెూల్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాస్కర్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు జాయింట్ సెక్రటరీ కిరణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు..

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రమ్యశ్రీ..



**నిజాంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ నస్కల్ గ్రామాలలో మంగళవారం ఫ్లయింగ్ స్క్వాడ్ (ఫస్ట్)అధికారి రమ్యశ్రీ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎన్నికల నియమావళి సవ్యంగా నడిచేలా ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించరాదని తెలిపారు.ఎవరైనా 50 వేల పైచిలుకు డబ్బును తీసుకువెళ్తే అట్టి డబ్బును సీజ్ చేస్తామని తెలిపారు.ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు మద్యం,డబ్బులకు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కంప్యూటర్ ఆపరేటర్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ్ దివస్ సంబరాలు

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్'వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ జ్యోతిరావు పూలె విగ్రహం సర్కిల్ వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ



ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిందని ,ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు రఘు,అంబటి శ్రీనివాస్ జ్యోతిరాజ్ క్రాంతి యాదవ్,బంటి యాదవ్ వనంహరి,నరేష్ తదితర నాయకులు,కార్యకర్తలు హాజరైనారు.

## కొనసాగుతున్న 'ఇండిగో' సంక్షోభం'..శంషాబాద్ విమానాశ్రయంలో 58ఇండిగో విమానాలు రద్దు



**శంషాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)**ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం కొనసాగుతోంది.మంగళవారం మొత్తం 58 విమానాల రద్దయ్యాయి. శంషాబాద్ విమానాశ్రయంకు రావాల్సిన14,ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 44 సర్వీసులు ఉన్నాయి.దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విశాఖ నుంచి బెంగళూరు,హైదరాబాద్ కు వెళ్లే 6 ఇండిగో సర్వీసులను రద్దు చేశారు.అదేవిధంగా చెన్నైలో 41 విమానాలు,బెంగళూరు విమానాశ్రయంలో 121 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది.ఇండిగో సంక్షోభం దృష్ట్యా ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.స్పైస్ జెట్ విమానయాన సంస్థ దేశవ్యాప్తంగా వంద అదనప విమానాలను అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే,తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది.ముంబయి,దిల్లీ,పుణె,హౌవ్లా నుంచి హైదరాబాద్కు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. చెన్నై,బెంగళూరు విజయవాడ, రాజమహేంద్రవరం,కాకినాడ,విశాఖతో పాటు ఇతర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

## నాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వి.ఎస్.పి.ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఉప్పల్,డిసెంబర్09(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సోనియమ్మ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి సంతోషంగా వేడుకలు చేసుకున్నారు.వివిఎస్ ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా మహంకాళి గుడి కమిటీ సభ్యులకి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెతుకు శ్రీనివాస్ రెడ్డి కృష్ణయాదవ్,నర్సింగ్ రావు షర్ఫుద్దీన్ సునీల్ రెడ్డి,నాగేష్,నరేష్,సిహెచ్ నరేష్ ఫిరోజ్,రేవంత్, శ్రీనివాస్ రెడ్డి,నరేష్,యూసుఫ్,అక్యుబ్, సురేష్ మహిళా నాయకులు ఉమా విజయమ్మ యాస్మిన్ మమత,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ్ దివస్ సంబరాల్లో ఉద్యమనాయకులకు సన్మానాలు

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినమైన డిసెంబర్ 9ని విజయ్ దివస్ పూరస్కరించుకొని జియాగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరహరి చారి ప్ర.కార్యదర్శి సి.బాబు,ల ఆధ్వర్యంలో ఇమాంపురలోని అంబెద్కర్ విగరహానికి పాలాభిషేకం నిర్వహించి,ఉద్యమ నాయకులూ రంగా పరంధాములు,శ్రీనివాస్ గుప్తాలను సన్మానించి విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేసీఆర్ ఆశయాల మేరకు జియగూడ డివిజన్ కమిటీ పనిచేస్తుందని,గత 2001నుండి ఇప్పటి వరకు పార్టీ కోసం పని చేసుకుంటూ ఉద్యమకారులుగా తెలంగాణలోనే



ఆదర్శంగా జియాగూడ డివిజన్ నిలుస్తుందని ఇప్పటికైనా గుర్తించి ఉద్యమకారులకు ప్రాధాన్యత పదవులు ఇవ్వాల్సిందిగా నాయకులు ఆశిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నేతలు జడల మోహన్,దేవేందర్ సాగర్,హేమంత్ రాజ్ మనోజ్ ప్రకాష్,అనిత శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గజ్రే కిషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జియాగూడ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గజ్రే కిషన్ ఆధ్వర్యంలో జియాగూడ ప్రభుత్వ పాఠశాలలో శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ నాయకుడు కూరాకుల కృష్ణ,అతిధులుగా కార్వాన్ నియోజక వర్గం బిబ్లాక్ అధ్యక్షులు చంటిబాబు పాల్గొని వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గ్లూకోజ్ పోష్టిక ద్రవం,బిస్కెట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులూ గోవర్ధన్,గ్రేటర్ ఉపాధ్యక్షులు శివలాల్ సింగ్,గ్రేటర్ హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పోటీ చేసిన అబ్యార్థిని కీర్తి రాకేష్,కార్వాన్ నియోజక వర్గం ఏబ్లాక్ మహిళా అధ్యక్షురాలు వనజ,కార్వాన్ నియోజకవర్గం బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు షకీల,పార్టీ గోల్కొండ డివిజన్ అధ్యక్షులు హబీబ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్యలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్09(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని కార్వాన్ గిర్కపల్లిలోని ముస్తయిద్పుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు,బిస్కట్స్ పీఎంపిని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ టిపిసిసి యస్సి సెల్ వైస్ చైర్మన్ వినోద్ సింగ్,జిహెఛ్ సిసి సెక్రటరీ హమీద్,జియాగూడ డివిజన్ యస్సి సెల్ ప్రెసిడెంట్ గజ్రే కిషన్ హబీబ్,మహిళా ఏబ్లాక్ అధ్యక్షురాలు వనజ,బిబ్లాక్



ప్రెసిడెంట్ షకీలా,సీనియర్ నాయకులు దుర్గా శ్యామల,స్కూల్ ప్రిన్సిపాల్ బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదినోత్సవ సందర్భంగా రామంతాపూర్ హెూమియోపతి హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ





## టిపిసిసి సభ్యులు వినోద్ దర్శనం

**ఉప్పల్,డిసెంబర్09(సూర్యరేఖ)** కాంగ్రెస్ అధినేత్రి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 79వ జన్మదిన సందర్భంగా మంగళవారం ఇండియన్ యూత్ కాంగ్రెస్ మాజీ నేషనల్ కోఆర్డినేటర్ టిపిసిసి సభ్యులు వినోద్ కుమార్ దర్శనం ఆధ్వర్యంలో రామంతాపూర్ హెూమియోపతి హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిడెంట్ డాక్టర్ నోమి, వారి సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి అనిల్ కుమార్,బాబు చింటూ మధు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినోద్ ముదిరాజ్ మాట్లాడుతూ... సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లే తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. తెలంగాణ చిత్రపటాన్ని ప్రపంచ పటంలోనే పై స్థాయిలో ఉండే విధంగా తెలంగాణ రైసింగ్ 2047కి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ సమ్మిట్-2025 చేపట్టారని అన్నారు. ఇప్పటికే ప్రపంచంలోని నలుమూలల నుండి అత్యుత్త ఉన్నత స్థాయి కంపెనీలు నాలుగు నుండి ఐదు లక్షల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ పెట్టడానికి ముందుకు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమం వల్ల తెలంగాణలోని యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మరిన్ని పెరుగుతాయని, సాఫ్ట్వేర్,ఫార్మా రంగంలో తెలంగాణ ప్రపంచంలోనే నంబర్ వన్ పొజిషన్ కి వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# తెలంగాణ ఆత్మగౌరవం గెలిచిన రోజే విజయ్ దివస్





**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్**

**ఉప్పల్,డిసెంబర్09(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ్ దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పాలాభిషేకం చేసి,బాణా సంచార కాల్చి స్వీట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ రథసారథి కేసీఆర్ 11రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి,ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు అని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...కేసీఆర్ ఉక్కు సంకల్పం ముందు కేంద్రం తలొగ్గి తెలంగాణ ఏర్పాటును ప్రకటించిన రోజని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు,ఉద్యమ నాయకులు బస్తీ కాలనీ మహిళలు,ట్రాలీ ఆటో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా




**నిజాంపేట,డిసెంబర్9(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే ప్రతి నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బహుజన మహా కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాగోల్ల తిరుమలేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతానని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా బలపరిచిన బహుజన మహాకూటమి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.నన్ను సర్పంచ్ గా గెలిపించినట్లయితే చల్మెడ కమాన్ నుండి నందగోకుల్ వరకు పెండింగ్ లో ఉన్న రోడ్డును వేయించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బహుజన మహా కూటమి సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి

**మండల అసిస్టెంట్ ఎక్సపెండించర్ అబ్జర్వర్ ఎండి.జియదుద్దీన్**




**నిజాంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చులను ఖచ్చితంగా చెప్పాలని మండల అసిస్టెంట్ ఎక్సపెండించర్ అబ్జర్వర్ ఎండి.జియదుద్దీన్ అన్నారు. మండలంలోని16 గ్రామాల్లో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని సూచించారు.సభలు,సమావేశాలు నిర్వహించాలని అనుకునే వారు అనుమతులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి,తహశీల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహశీల్దార్ రమ్యశ్రీ,ఎంపిఓ నరసింహారెడ్డి,ఎస్ఐ రాజేశ్,తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రీవ ఎన్నికైన సర్పంచ్,లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**దామరగిద్ద,డిసెంబర్09(సూర్యరేఖ)**ఏకగ్రీవ ఎన్ని కైన సర్పంచ్,లు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్,లను మాజీ ఎమ్మెల్యే ఎస్అర్ రాజేందర్ రెడ్డి శాలువలతో సన్మానించారు దామరగిద్ద మండలం బాపంపల్లి నారాయణపేట మండలం ఊటకుంట తండా సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యారు.దామరగిద్ద మండలం బాపంపల్లి గ్రామానికి సెందిన గవినోళ్ల శ్రీనివాస్ సర్పంచ్ గా ఎన్ని కయ్యారు.నారాయణపేట మండలం ఊటకుంట తండాకు చేందిన సర్పంచ్ వెంకట్ నాయక్,లు ఇద్దరు కూడ బీఆర్ఎస్ పార్టీ వారే కావడంతో వీరికి నారాయణపేట జిల్ల కేంద్రం క్యాంప్ కార్యలయంలో మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్ల అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి శాలువా పులామాలతో సన్మానించారు.గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలువ్వాలని వారికి సూచించారు.

## గ్రామస్తులారా ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా.!

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొమ్మెన మల్లేశం (దేవుడు)**




**నిజాంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మన మల్లేశం (దేవుడు)పోటీ చేస్తున్నానని గ్రామస్తులు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసినట్లయితే గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గతంలో మల్లన్న ఆలయ కమిటీకి చైర్మన్ గా ఉండి ఆలయాన్ని అభివృద్ధి దిశగా పనిచేశామని,అలాగే గ్రామ సర్పంచిగా గ్రామస్తులు ఆశీర్వదించినట్లయితే తప్పకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,కాకిరాజయ్య,బొమ్మెన మల్లేశం,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


## ఆశీర్వదిస్తే సేవ చేస్తా..

**గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..**




**నిజాంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మెట్టు లక్ష్మీ సిద్ధరాములు,పోటీ చేస్తున్నానని గ్రామస్తులు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసినట్లయితే గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో ఏ కులంలో సమస్య ఉన్న నన్ను పిలిచిన వెంటనే వెళ్లి వారికి సహకరించి సమస్య లేకుండా చూశానని, గ్రామంలో విడిసి కమిటీ నియామకంలో నాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చమన్నారు.ప్రతిరోజు ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలదృష్ట కలిసి పనిచేయడం జరిగిందని తెలిపారు.నాకు ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం వచ్చినందున గ్రామస్తులందరూ మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న లారీ..డ్రైవర్ కు గాయాలు




**చెన్నూర్,డిసెంబర్09(సూర్యరేఖ)** భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్,కు గాయాలు అయ్యాయి. సంగారెడ్డి ప్రాంతానికి చెందిన లారీ చెన్నూరు-మంచిర్యాల రహదారిలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ రసూల్కి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు చికిత్స నిమిత్తం అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్వేతా తెలిపారు.

# పట్టణంలో రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్









**బెల్లంపల్లి,డిసెంబర్09(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి కంటా చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ అభివృద్ధి కోసం ప్రభుత్వ గ్రాంట్లతో మొత్తం ఎనిమిది కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న నిర్మాణాలు,ఇతర అడ్డంకులు తొలగించడంతో ఏరియా ఆసుపత్రి నుంచి కాంతా వరకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు.అదే విధంగా కంటా చౌరస్తా నుంచి కన్నాల పైవంతెన వరకు రోడ్డు మరమ్మత్తులు,అభివృద్ధి పనుల కోసం నాలుగు కోట్లు మంజూరు అయ్యాయని,ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు.రోడ్డు వెడల్పు ప్రాజెక్టులో భాగంగా శిశు మందిర్ పాఠశాల రహదారి అభివృద్ధి కూడా త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. సంబంధిత రహదారి గుర్తింపు గీతల పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాయికిరణ్, ఏఈ నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి మన సోనియాగాంధీ





## నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,డిసెంబర్09(సూర్యరేఖ)** స్వరాష్ట్ర ప్రదాత,స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చి,నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి తల్లి సోనియాగాంధీ అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నెమలి అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం సహకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సేవాదళ్ మైనారిటీ ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ సెల్,మహిళా,ఎన్ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి






**స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..**
**సురక్షిత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ పని చేస్తుంది..**
**పోలీసుల కవాతు**
**సీఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి,డిసెంబర్09(సూర్యరేఖ)** ఈ నెల17న జరగబోయే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా,స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సురక్షిత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ పని చేస్తుందని సీఐ కే. శశిధర్ రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా ఎన్నికలు సాగేందుకు సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిదిలోని చిర్రకుంట,పులిమడుగు,గుడిపెల్లి, వెంకటాపూర్ గ్రామాలలో మంగళవారం పోలీసుల కవాతు (ఫ్లాగ్ మార్చ్)నిర్వహించి ఎన్నికల ప్రక్రియలో ప్రజలు ధైర్యంగా,ఎలాంటి భయం లేకుండా పాల్గొనాలని ప్రజలకు నమ్మకం కల్పించారు.ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుపుకోవాలని కోరారు.ఎన్నికల ప్రక్రియలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బెదిరింపులు,ఓటర్లపై ఒత్తిడి, అశాంతి సృష్టించే చర్యలు,సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం,ద్వేషపూరిత పోస్టులు పంపిన వారిపై కఠినమైన,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనవసరంగా యువత గొడవల్లో ఇరుక్కుని కేసుల పాలు కావద్దని ఆయన సూచించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతియుతంగా,నిష్పక్ష పాతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య ప్రక్రియను సఫలీకృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని మందమర్రి,రామకృష్ణాపూర్, కాసిపేట దేవాపూర్ స్టేషన్ల ఎస్ఐలు,స్పెషల్ పార్టీ,50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి,ఎంపీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**గ్రామ సర్పంచ్ అభ్యర్థి చలిమేటి నరేందర్**




**నిజాంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని నిజాంపేట గ్రామసర్పంచ్ అభ్యర్థి చలిమేటి. నరేందర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామంలో నరేందర్ ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారితే గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నమ్మే పరిస్థితులు లేరన్నారు.రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఇస్తున్నటువంటి నిధులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వాన్ని నడిపిస్తుందన్నారు. నిజాంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నరేందర్ ను గెలిపించినట్లైతే ఎంపీ రఘునందన్ రావు రూ.25 లక్షల నిధులను కేటాయిస్తారని హామీ ఇచ్చారు. ప్రజలు తప్పకుండా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిద్ధరాంరెడ్డి,జాల పోచయ్య,తాళ్లపల్లి కిషోర్ గౌడ్,శివప్రసాద్ గరుగుల సుధాకర్,రమేష్, అరవింద్,నవీన్ గేరిగంటిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి..

**ఎస్ఐ రాజేష్**




**నిజాంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ రాజేష్ గ్రామ ప్రజలకు సూచించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం గ్రామకచేరి వద్ద గ్రామస్తులకు స్థానిక ఎన్నికలపై అవగాహన కల్పించారు.ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. సర్పంచ్ వార్డు పోటీల్లో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ఇబ్బందులు గురి చేయవద్దని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఎవరైనా ఎన్నిక నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్,సుధాకర్,పరశురాంగౌడ్,నవీన్,సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,సిద్ధగౌడ్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసిన కార్పొరేటర్ బోహిని దర్శన్..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 09(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని ఇమాంపుర ప్రాంతంలోని మర్గి మాత ఆలయం వద్ద నుండి సోనా అండ్ సోనా హెూటల్ వరకు జనరల్ బడ్జెట్ తో మంజురీ ఆయన నిద్దులతో సిసి రోడ్డు పనులు ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ నాయకులు,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ పాల్గొని భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ...తనమీద విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు సేవా చేసి డివిజన్ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.జియాగూడ అభివృధికి కట్టుబడి ఉన్నానని అన్నారు.జియాగూడలో అనేక సంవత్సరాల నుండి సరి ఆయన రోడ్స్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని,తను జియాగూడకు కార్పొరేటర్ ఆయన తర్వాత ముందుగా డ్రైనేజీ లైన్స్,తరువాత వాటర్ లైన్స్,ఆతరువాతనే సి.సి రోడ్ పనులు చేయడం జరుగుతున్నదని అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఒక ఏరియా తర్వాత మరొక ప్రాంతంలో సిసిరోడ్స్ వేయడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జియాగూడ ఇమంపురా నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ రాజేష్, ఆకాష్, వాగ్ మరే తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల గ్రామాభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేస్తా

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..**
**సర్పంచ్ అభ్యర్థి కడారి వీరస్వామి**

**పెద్దపల్లి,డిసెంబర్09(సూర్యరేఖ)**మల్యాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ సమగ్రాభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కడారి వీరస్వామి స్పష్టం చేశారు.కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని మల్యాల,జగ్గయ్యపల్లె గ్రామంలో మంగళవారం ఇంటింటికి తిరిగి ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధిలో ప్రజలందరు భాగస్వాములు కావాలని ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మల్యాల గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారాలు అందించాలని కోరారు. గ్రామంలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని,గతంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసిన వారు గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టక పోవడంతోనే సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో రైతులు,యువత, విద్యార్థుల సమస్యలు,సిసి రోడ్లు,డ్రైనేజీలు, వీధిలైట్లు,వంటి మౌలిక వసతుల కల్పన కోసం గత ప్రజా ప్రతినిధులు కృషి చేయలేదని,తనను ఆదరించి గెలిపిస్తే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన బరోసా ఇచ్చారు.అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకే సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచానని,గ్రామస్థులు తనపై నమ్మకం ఉంచి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే అందుబాటులో ఉండి నిరంతరం ప్రజల కోసం పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో చేసే అభివృద్ధిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని గెలిచిన వెంటనే ఒక్కొక్కటిగా పనులు పూర్తి చేసి ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటానన్నారు. మల్యాల,జగ్గయ్యపల్లె ప్రజలు అందరూ తనను ఆదరించి ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామంలోని అన్ని వార్డుల ప్రజలు తనను ఆదరిస్తున్నారని వారి ఆశలను వమ్ము చేయకుండా



గ్రామ అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర యువజననాయకుడు ఇలియాస్ అలీ

**కామారెడ్డి,డిసెంబర్09(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన నాయకుడు తనయుడు ఇలియాసలీ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎన్ని అడ్డంకులు ఆటంకాలు ఎదురైన సోనియాగాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కాంక్షలు సహకారం చేశారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానులకు తినిపించారు "సోనియా గాంధీ నాయకత్వం దేశాన్ని ప్రజాస్వామ్య విలువల దిశగా నడిపించింది.ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె అడుగుజాడల్లో నడవాలని మా సంకల్పం"అని అన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ తరపునపార్టీ తరపున పేదలకు బట్టలు, పండ్లు పంపిణీ..**

ఈ కార్యక్రమంలో ఐరన్ సందీప్ కుమార్




గుడుగుల శ్రీనివాస్,గోనే శ్రీనివాస్,గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఉరదండ నరేష్,చాట్ల రాజేశ్వర్ కన్నయ్య,పుట్నాల శ్రీనివాస్,పంపరి లక్ష్మణ్ అజ్మత్,అతిక్,శివ కృష్ణమూర్తి అన్వర్ ఎజాజ్ సత్యం,రాజు,సుదర్శన్, సల్మాన్,భూమనీ బాలరాజ్ లక్కపతిని గంగాధర్, నమ సిరాజ్,గంప ప్రసాద్ షేరు,అంజద్,లడ్డు,కిరణ్, శిరీష్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక యువకులు మహిళా కాంగ్రెస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో సోనియాగాంధీ 79వ జయంతి వేడుకలు



**బెల్లంపల్లి,డిసెంబర్09(సూర్యరేఖ)** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు సోనియాగాంధీ79వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు,కార్యకర్తల సమక్షంలో కేక్ కోసి పుట్టినరోజు వేడుకలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బండి రాము మాట్లాడుతూ... సోనియాగాంధీ తెలంగాణ ఆవిర్భావానికి కీలకంగా నిలిచిన నాయకురాలని దేశానికి ఎన్నో సేవలు చేసినవారిగా పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈవేడుకలో పాల్గొన్న వారు మత్తమారి సూరిబాబు, ముచ్చర్ల మల్లయ్య,బండి రాము కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొదటి విడత ప్రచారం




**కామారెడ్డి,డిసెంబర్09(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో మొదటి విడత ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది.ఎన్నికల నిబంధనల ప్రకారం ఇవాళ సాయంత్రం6గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం6గంటల వరకు తొలి విడత ప్రాంతాలు మద్యందుకాణాలు,బెల్టు షాపులకు బందు అమల్లోకి వచ్చింది.కామారెడ్డి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం హెూరాహెూరీగా సాగింది.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలైన భారత రాష్ట్ర సమితి,భారతీయ జనతా పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మెజార్టీ సర్పంచ్ స్థానాలే లక్ష్యంగా ప్రచారం చేశాయి.మొదటి విడత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రతిరోజు అభ్యర్థులకు సలహాలు ఇస్తూ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికార పార్టీకి షాక్ ఇచ్చేలా వ్యూహాలు అమలు చేశారు.మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బలమైన కాండిడేట్ల దించి అధికార పార్టీకి షాకిచ్చేలా చేశారు.ప్రచారం ముగియడంతో అభ్యర్థులు టెన్షన్ మొదలైంది మేజర్ గ్రామపంచాయతీలో అధికార పార్టీకి షాక్ తగిలేటట్టు కనిపిస్తుంది.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో సత్తుపల్లి ఎమ్మెల్యే



**ఖమ్మం,డిసెంబర్09(సూర్యరేఖ)**సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘనంగా నిర్వహించారు.కేకును కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణను ఏర్పాటు చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు నాయుకులు యూత్ కాంగ్రెస్ నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్..




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్09 (సూర్యరేఖ)** జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే మద్దూరు మండలంలోని దోరేపల్లి మండల పరిషత్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు,కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం,ఓటర్లు వచ్చి,వెళ్ళేదారులు, కేంద్రాల్లో ఓటర్లకు కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ నెల11న,ఉదయం7 గంటల నుంచి జిల్లాలోని కోస్గి, మద్దూరు,కొత్తపల్లి,గుండుమాల్ మండలలోని అన్ని గ్రామాల్లో వార్డు సభ్యుల,సర్పంచి స్థానాలకు పోలింగ్ జరగనుందని,కేంద్రాలలో అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

## కాంగ్రెస్ తో విసిగిన ప్రజలు..

**పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి**



**శంషాబాద్,డిసెంబర్09 (సూర్యరేఖ)** ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.పంచాయతీ ఎన్నికల ప్రచారం నియోజకవర్గం శంషాబాద్ మండలం ముచింతల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాఘవేందర్ తరపున ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి అందరికీ అభివాదం చేస్తూ




పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నింపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజలు బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వదించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పాలకులు తప్పుడు ప్రచారం,తప్పుడు హామీలు ఇస్తూ ప్రజల ఆశలతో ఆటలాడుతున్నారన్నారు.ఈ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడటం కష్టమని,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా సత్తా చాటడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్09(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని,మహిళను ఇంటి దేవతగా అభిమానిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో కుటుంబంలో కొడుకు కూతుళ్లలో ఆడబిడ్డకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.



ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని కుటుంబానికి యజమానిగా చేసి రేషన్ కార్డులు, గృహ జ్యోతి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని ఈ సంస్కృతిని భావితరాలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్ క్విజ్ కాంపిటీషన్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఉదారి వర్షిత్ కుమార్ గౌడ్

**మంచిర్యాల,డిసెంబర్09(సూర్యరేఖ)** జిల్లా కేంద్రంలోని కార్మెల్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్ క్విజ్ కాంపిటీషన్ లో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఉదారి వర్షిత్ కుమార్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించాడు.మన దేశంలో గణిత చరిత్రకు వన్నెలద్దిన శ్రీనివాస రామానుజన్ జన్మదినం (డిసెంబర్ 22) పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రినెట్,సొల్యూషన్స్ రిప్రజెంటేటివ్ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్మెల్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్ క్విజ్ కాంపిటీషన్ లో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఉదారి వర్షిత్ కుమార్ గౌడ్ బంగారు పతకాన్ని సాధించాడు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్



క్విజ్ పోటీలో విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం అద్భుత విజయమని,ఈ సాధన గణితంలో అతని దృఢమైన పట్టుదల సమర్థతను సూచిస్తుందని,ఇలాంటి పోటీలు విద్యార్థులలో సమస్యలు పరిష్కరించే నైపుణ్యాలను, విశ్లేషణాత్మక ఆలోచనను మరింత బలపరుస్తాయని అన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మద్దతుతో ఇలాంటి



విజయాలు సాధ్యమవుతాయని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని,ఇలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని ఈ విజయం వారి విద్యాభ్యాసంలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ సిస్టర్ రినెట్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఝాన్సీలింగాపూర్‌లో రామకిష్టయ్య ప్రచార జోష్





**ప్రజల్లో హామీల హీట్**

**గ్రామాభివృద్ధికి 'రామన్న మేనిఫెస్టో'..**

**రామాయంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో సందడిగా మారింది. సర్పంచ్ అభ్యర్థి మానెగళ్ళ రామకిష్టయ్య చేపట్టిన ప్రచారానికి గ్రామస్తులు,ముఖ్యంగా మహిళలు భారీగా హాజరయ్యారు.ఇంటింటా పాదయాత్ర నిర్వహించిన రామకిష్టయ్యకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.గ్రామ స్థాయి సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతున్న రామకృష్ణయ్య "గ్రామం అభివృద్దే నా ఏకైక లక్ష్యం"అని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ భవిష్యత్తుకు దారితీసేలా 'రామన్న మేనిఫెస్టో' విడుదల చేస్తూ పది హామీలను గ్రామస్థులకు అందించారు. 'రామన్న మేనిఫెస్టో' ప్రజల కోసం పది హామీలు..కోతుల బెడద నిర్మూలన,గ్రామంలో పెరుగుతున్న కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ. ఆడపిల్ల జన్మకు గౌరవం,గ్రామంలో ఆడపిల్ల పుడితే కుటుంబానికి రూ 5,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ నిరుపేదల పెళ్లిళ్లకు అండ ఆర్థికంగా బలహీన వర్గాల వివాహాలకు రూ.11,000 నగదు సహాయం.మరణ సంస్కారాలకు సాయం గ్రామంలో ఎవరు చనిపోయినా కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం. సదాశివనగర్ తండాకు బీటీ రహదారి, గ్రామం నుంచి తండా వరకు పక్కా బ్లాక్‌టాప్ రోడ్డు, మంచినీటి సమస్యలకు పరిష్కారం నీటి ఇబ్బందులు ఉన్న ప్రతి గల్లీలో మినీ ట్యాంకుల నిర్మాణం పర్మినెంట్ వైకుంఠ రథం గ్రామానికి శాశ్వతంగా వైకుంఠ రథాన్ని అందుబాటులో ఉంచడం మినీ ఫంక్షన్ హాల్ గ్రామంలోని పెళ్లిళ్లు, వేడుకల కోసం ప్రత్యేకంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం.ప్రతి కులానికి కమిటీ హాల్ బీసీ,ఓసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల కోసం కమిటీ హాళ్ల ఏర్పాటు బస్తీ దవాఖాన గ్రామంలో



ప్రాథమిక ఆరోగ్య సేవల కోసం బస్తీ దవాఖాన స్థాపన,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రకటించిన ఈ మేనిఫెస్టో గ్రామస్తుల్లో చర్చనీయాంశంగా మారింది.రామకృష్ణయ్య హామీలు అమల్లోకి వస్తే ఝాన్సీ లింగాపూర్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలు ఓపికగా విన్న రామకృష్ణయ్య విజయం సాధించిన వెంటనే ప్రతి హామీని కార్యరూపంలోకి తెస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో మార్పు కోసం రామన్న ఇచ్చిన ఈ మాటలతో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

## నాలుగు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు..

**ఎన్నికల ప్రచారం బంద్..**

**ఆయా మండలాల్లో మద్యం దుకాణాలు మూసివేత..**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్ 09 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురు వారం)జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా,ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు.తొలి విడత ఎన్నికలు జరిగే కోస్గి,కొత్తపల్లి గుండుమాల్, మద్దూరు నాలుగు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల (17:00 గంటల)వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తాపట్నాయక్ స్పష్టం చేశారు.ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదని తెలిపారు.

**నిషేధాజ్ఞల అమలు..**

ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ నాలుగు మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం సాయంత్రం5గంటల నుంచి (ఎస్ ఈసి163 బిఎన్ ఎస్ఎస్)అమలులోకి వస్తాయనీ,ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుమిగూడటం నిషేధం అన్నారు.

**మద్యం దుకాణాలు బంద్..**

ఈరోజుసాయంత్రం 5 గభ్యభ్యధ ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్నిమద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.

**పోలింగ్ వివరాలు..**

పోలింగ్ డిసెంబర్11వ తేదీ,గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం1:00 గంటల వరకు నిర్వహించ బడుతుందనీ చెప్పారు.

**ఓట్ల లెక్కింపు..**

పోలింగ్ ముగిసిన అనంతరం,అదే రోజు(డిసెంబర్ 11)మధ్యానం 2.00 గంటల నుండి ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల వెల్లడి జరుగుతుందని ఆమె తెలిపారు.

## విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ను కలిసిన భారతీయ కిసాన్ సంఘం



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్09 (సూర్యరేఖ)** నారాయణపేట విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ గా బదిలీపై నారాయణ పేటకు ప్రమోషన్ లో వచ్చిన సందర్భంగా భారతీయ కిసాన్ సంఘం నారాయణపేట జిల్లా తరపున పూల బొకే, శాలువాతో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా సన్మానించారు.అనంతరం భారతీయ కిసాన్ సంఘం సభ్యులు జిల్లా విద్యుత్ శాఖ అధికారితో సమస్యలపై వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు శాసమోల బాలప్ప,జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి,సహ కార్యదర్శి ప్రభు మిస్కిన్,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్పస్వామి ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి,ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ, బాపనపల్లి రాము జాజాపురం లక్ష్మీకాంత్,డి.ఈ. నరసింహారావు,డిఇ టి.జితేందర్ నాథ్,ఏడి ప్రదీప్ కుమార్,ఏఈ విజయభాస్కర్ వెంకటేష్ విద్యుత్ అధికారులు నారాయణపేటకు ఎస్సీగా వచ్చిన సందర్భంగా గౌరవార్థం రైతుల సమస్యలపై పరిష్కరించి న్యాయం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనని కలవవచ్చుని విద్యుత్ సమస్యలు మా సంస్థల ద్వారా అందరికీ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## మణికొండ నుంచి అయ్యప్ప దీక్షకు తరలిన స్వాములు..



**మణికొండ,డిసెంబర్09(సూర్యరేఖ)** అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ మున్సిపాలిటీలో మంగళవారం మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ స్వామి,తిరుమల్ రెడ్డి (18వ పడి) పి.సునీల్, సురేందర్,సంగం ప్రశాంత్, ఆదర్శ్,సారియా,రేవంత్ యాదవ్,నితీష్ యాదవ్,మనోజ్,నిఖిల్ రాజ్,లు అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనార్థం తరలివెళ్లారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ...స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ల్యాంకో హిల్స్ రహదారిలో గల హనుమంతుని ఆలయంలో సామూహిక బిక్ష చేసి స్వాములు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సుమనళిని,భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి





**ఏరియాలో 56వ రక్షణ పక్షోత్సవాలు..**
**రక్షణ కమిటీ కన్వీనర్,జీఎం (ఎస్టేట్)కార్పొరేట్ టి. లక్ష్మీపతిగౌడ్**

**మందమర్రి,డిసెంబర్09(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ టి లక్ష్మీపతి గౌడ్ జీఎం (ఎస్టేట్) కార్పొరేట్ అన్నారు. సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాలను తగ్గించి, ఉద్యోగుల భద్రతను పెంచే లక్ష్యంతో భద్రతా అవగాహన కార్యక్రమంలో బాగంగా 56వ రక్షణ పక్షోత్సవాలు ఏరియాలో ఘనంగా నిర్వహించారు. 56 వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్ టి లక్ష్మీపతి గౌడ్ జీఎం (ఎస్టేట్) కార్పొరేట్, మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఏరియాలోని కె.కె ఓపెన్ కాస్ట్ గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకి,దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని వారు అన్నారు. జీవితంలో ఎలాంటి మార్పు అయినా మనం కోరుకున్నప్పుడే జరుగుతాయని వారు అన్నారు. సంస్థ మనుగడ ఉండాలంటే వందశాతం పనిగంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతు రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణ తో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుంది అని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ యొక్క లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అని అన్నారు. సింగరేణిలోని మొదటిగా ఏరియాలోని కేకే ఓసి గనిని ఒక షిఫ్ట్ మొత్తం మహిళా ఉద్యోగులతో నడిపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ ముందుకు వెళ్లాలంటే ప్రతి ఉద్యోగి నియమ, నిబద్ధత, కృషి అవసరమని అన్నారు. గనిలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురైనప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్టు అధికారి మల్లయ్య, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్, తనిఖీ సభ్యులు టి లక్ష్మీపతి గౌడ్,జిఎం ఎస్టేట్ కార్పోరేట్ కన్వీనర్ బొల్లం శ్రీనివాస్,ఎస్ఓటు జిఎం సత్తుపల్లి ఏరియా స్వీటీ వీరన్న,ఈఈ (ఈ అండ్ ఎం)సోలార్ కార్పొరేట్ జి. లక్ష్మీరాజు,ఎస్ఎస్ఓ,ఓ/ఓ జిఎం ఆర్.జి 01,టి శంకర్,అడిషనల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) కార్పొరేట్ డాక్టర్ కే.నాగేశ్వరరావు మెడికల్ సూపరింటెండెంట్ కేకే డిస్పెన్సరీ(ఫస్ట్ ఎయిడ్ మెంబెర్)పులిపాక అభిలాష్,వర్క్మెన్ ఇన్స్పెక్టర్ ఎండి వాసివుద్దీన్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఎలక్ట్రికల్ ఎండి. రహీముద్దీన్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మెకానికల్ ప్రాజెక్టు ఇంజనీర్ వెంకట వంశీధర్, మేనేజర్ రామరాజు,సంక్షేమ అధికారి సందీప్ సీనియర్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి యూత్ కాంగ్రెస్ టోర్నమెంట్‌కు ఉత్సాహం నింపిన బండి ప్రభాకర్ యాదవ్





**బెల్లంపల్లి,డిసెంబర్09(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న వార్డు వారీ యూత్ కాంగ్రెస్ క్రికెట్ టోర్నమెంట్‌లో టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్,13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా13వ వార్డు జట్టుకు తన సొంత ఖర్చులతో టీషర్టు అందజేసి క్రీడాకారులకు ఉత్సాహం నింపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని,ఓటమి భయపడకుండా నిరంతర శ్రమతో ముందుకు సాగాలని యువ క్రీడాకారులకు సూచిస్తూ బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రోత్సాహపరిచారు.ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న గుర్రం రాజేష్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు,బీసీ సెల్ ఎస్సీసెల్ మైనార్టీ విభాగం నాయకులు,సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు వివిధ వార్డుల క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.

# రెండవరోజు కార్మికులకు మద్దతు తెలిపిన బిజెపి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్




**దిగిరాని యాజమాన్యం..**
**కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు కదిలేది లేదని హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**

**ఉప్పల్,డిసెంబర్ 09(సూర్యరేఖ)** నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్సపోర్ట్స్ సంస్థ మహిళా కార్మికుల నీరసనదీక్ష 2వ రోజు కొనసాగింది.కార్మికులకు మద్దతుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ దీక్షలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...యాజమాన్యం దిగివచ్చి ఎన్నో ఏళ్లుగా ఇదే సంస్థలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని,యాజమాన్యాన్ని వదిలేది లేదని హెచ్చరించారు.2000 మంది మహిళా కార్మికులు రోడ్డు పైన రెండు రోజులుగా కూర్చొని ఉన్న చలించని యజమాన్య మొండి వైఖరిని తీవ్రంగా ఖండిచారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,బాలచందర్,శ్రీనివాస శర్మ,రవీంద్రసాగర్, వెంకటేష్,తెలంగాణ సంపత్ సత్యం,రాజిరెడ్డి,



చెంద్రమౌళి,అపర్ణ గౌడ్,మంజులవాణి మరియు బిజెపి ఉప్పల్ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూళనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి..

**దిసిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**




**మణికొండ,డిసెంబర్09(సూర్యరేఖ)** అవినీతి నిర్మూళనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దిసిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.ప్రపంచ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం దిసిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా సమగ్రతతో న్యాయపరమైన పారదర్శక సమాజంను నిర్మించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అవినీతిపై యుద్ధం ప్రకటించడంలో భాగంగా అవినీతికి పాటుపడుతున్న అధికార,అనధికారుల భరతం పడతామని మణికొండ ప్రజానీకానికి తెలియజేశారు.ప్రభుత్వ అధికారుల ఒత్తిడితో కానీ,అనధికార రాజకీయ పరపతి గల నాయకుల ఒత్తిడితో కానీ ప్రజలను జలగలుగా పట్టి పీడిస్తున్న వారు ఎంతటి వారైనా,ఆ సమాచారం తమకు అందించిన ఎడల సంబంధిత అధికారుల సహకారంతో కౌన్సిల్ తరపున వారికి వెన్నుదన్నుగా ఉంటామన్నారు. న్యాయపరమైన చట్ట బద్ధతతో కూడిన సహాయసహకారాలను అందిస్తామని కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ వివరించారు.ఈ కార్యక్రమంలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,మొహమ్మద్ ఆరీఫ్,అందే లక్ష్మణ్ రావు,దిలీప్ కక్కడ్,రామసుబ్బారెడ్డి శ్రీధర్,సుమనళిని కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,దేవి ప్రియ,ఉదయ్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలి..

**ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**
**మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్09(సూర్యరేఖ)** తెలంగాణ ప్రధాత,కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ నేటి యువతకు ఆదర్శమని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.ప్రేమ్ గౌడ్ అన్నారు.మంగళవారం సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి. ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా టి.ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ...సోనియాగాంధీ ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో సోనియాగాంధీ చొరవ ఎన్నటికీ మరువలేనిదని వివరించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించి తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అన్నారు.దేశ ప్రధాని పదవి వచ్చినా వద్దనుకొని వదిలిన మహానేత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.ధనుంజయ,భాష శ్రీనివాస్,బొల్ల వెంకటేష్,మహేష్ గౌడ్,సుధాకర్,లక్ష్మారెడ్డి ఎల్లప్ప శ్రీనివాస్,భరత్,ఓం ప్రకాష్,జగదీష్ సురేష్ అనిల్,శేఖర్,బండారి యాదగిరి ముక్రం రాము,లావణ్య,రాధికారెడ్డి,నీలం సునీత,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి..

**ఏరియా జిఎంకు వినతి పత్రం అందజేసిన ఐఎన్టీయూసీ నాయకులు**



**మందమర్రి, డిసెంబర్ 09 (సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులకు కేటాయింప బడ్డ సింగరేణి ఉద్యోగులకు స్పెషల్ ఎలక్షన్ లీవ్,లకు బదులు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని ఐఎన్టీయూసీ నాయకులు యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఏరియా జిఎం రాధాకృష్ణకు ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్,జాయింట్ సెక్రెటరీ జగన్నాధచారి లు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ...ఎలక్షన్ విధులు నిర్వహించే సింగరేణి ఉద్యోగులకు స్పెషల్ ఎలక్షన్ లీవ్ ఇవ్వడం వలన ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.స్పెషల్ ఎలక్షన్ లీవ్ కు బదులు ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని కల్పిస్తే ఓడి మాస్టర్లు సంవత్సర మాస్టర్లలో కలపడం జరుగు తుందని,దానివలన అలవెన్సులు ఎక్కువ రావడమే కాకుండా ప్లేడే సౌకర్యం కూడా లభించే అవకాశం ఉంటుందన్నారు. ప్రోత్సాహకాలు అంతర్గత అసెస్మెంట్ మార్కులకు లెక్కించబడతాయని,గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొన్న సింగరేణి ఉద్యోగులకు ఈ విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లోనైనా ఉద్యోగులకు తగిన న్యాయం జరిగేలా యజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

# బత్తులపల్లి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం





**అభినందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే**

**ఆశీర్వదించారు అభివృద్ధి చేస్తా- నూతన సర్పంచ్ ఉమా**

**ఖమ్మం,డిసెంబర్09(సూర్యరేఖ) :** కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామ పంచాయతీలో ఎస్టీ మహిళ రిజర్వేషన్లో కాంగ్రెస్ మహిళ అభ్యర్థిగా గుగులోతు ఉమారాణి నామినేషన్ దాఖలు చేశారు.టీఆర్ఎస్ మహిళా అభ్యర్థిగా కొర్ర విజయ నామినేషన్ దాఖలుచేశారు.కాగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,గ్రామ కాంగ్రెస్ నాయకుల సహకారంతో గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదుపరి వార్డు సభ్యులను అందరూ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ ప్రజలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నూతన సర్పంచ్ గుగులోతు ఉమారాణి, బత్తులపల్లి గ్రామపంచాయతీలో అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తానని నాయకులు గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావు,అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నోట్ కృష్ణారెడ్డి,గూగులోతు ప్రసాద్,బానోతు చందు దామల రాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు శీలం కృష్ణారెడ్డి,జంగా పిచ్చిరెడ్డి,పొదిలి వెంకటేశ్వర్లు లక్కిరెడ్డి ఏసు రెడ్డి బొగ్గుల వసంత రెడ్డి,శీలం సత్యనారాయణ రెడ్డి మంచాల వెంకటి జొన్నలగడ్డ శీను బోల్లి పోగు రామకృష్ణ,గుగులోతు పెంటయ్య బానోతు ధంజు మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయంపేటలో సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం








**రామాయంపేట,డిసెంబర్09(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలోని మెహార్ సాయి ఫంక్షన్ హాల్లో మంగళవారం సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్థానిక సీఐ వెంకట రాజాగౌడ్ ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటి కాలంలో సైబర్ క్రైమ్లు విపరీతంగా పెరిగినందున,సెల్ ఫోన్లు ఉపయోగించే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా అసలు మోసపోవద్దన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చక్కటి విద్యను అభ్యసించి పూర్తిచేసుకోని తమ తల్లిదండ్రులకు అటు అధ్యాపకుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారి సతీశ్,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,చత్రపతి శివాజీ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సందీప్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో సీపీఎం అభ్యర్థుల గెలుపు కొరకు మహా ర్యాలీ



**ఖమ్మం,డిసెంబర్09(సూర్యరేఖ) :** వైరా మండలం విప్పలమడక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్,జనసేన బలపర్చిన సర్పంచ్ సిపిఎం అభ్యర్థి ముత్తమల సంపూర్ణ గెలుపు కోసం భారీ ప్రదర్శనను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా అల్లి రాజేందర్



**మందమర్రి,డిసెంబర్09(సూర్యరేఖ)** మెదక్ పట్టణంలో గత మూడు రోజులుగా నిర్వహించిన సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు.సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా ఉద్యమిస్తూ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ,యూనియన్ కు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర మహాసభల్లో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అల్లి రాజేందర్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల హక్కుల సాధనలో రాజీలేని పోరాటాలు నిర్వహించి యూనియన్ బలోపేతానికి పాటు పడతానన్నారు. యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన రాజేందర్ ను బ్రాంచ్ అధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి,సిఐటియు నాయకులు అభినందించారు.ఈ మహాసభలకు ప్రతినిధులుగా మంచిర్యాల్ జిల్లా నుండి మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్, అంగన్వాడి నాయకులు భానుమతి సింగరేణి కోల్ వర్కర్ ఫెడరేషన్ కార్యదర్శి అల్లి రాజేందర్,సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకట స్వామి శ్రీరాంపూర్ డివిజన్ అధ్యక్షులు గుళ్ళ బాలాజీ, కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్,ఎన్. వెంకట్ రెడ్డి,బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్09 (సూర్యరేఖ)**గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులుతో మాట్లాడుతూ...ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు.కంట్రోల్ రూమ్ కి వచ్చిన రెండు ఫిర్యాదులపై ఆరాతీశారు. అలాగే ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలను పరి శీలించిమోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసిసి సంబంధించిన వార్తలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్జర్వర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్09 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి విడత ఎన్నికలపోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎన్నికలసాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షం లో మంగళవారం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ కొనసాగింది. ఈ ప్రక్రియను ఎన్నికలఅబ్జర్వర్ ని శితంగా పరిశీలించారు.జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత,విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని,ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. ఏకగ్రీవ మైన వార్డులు,గ్రామ పంచాయతీలను మినహాయించి జిల్లాలోని 53గ్రామ పంచాయతీల సర్పంచ్,361వార్డుల స్థానాలకు,480 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20శాతంరిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు,ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,డీ.పీ.ఓ సుధాకర్ రెడ్డి,డీ.పీ.ఆర్ఓ రషీద్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తాళ్లూరి శేఖర్ రావు**



**ఖమ్మం,డిసెంబర్09(సూర్యరేఖ) :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అడవి మల్లెల గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,పీఏసీఎస్ డైరెక్టర్ తాళ్లూరి శేఖర్ అన్నారు.మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో అడవి మల్లెల గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,పీఏసీఎస్ డైరెక్టర్ తాళ్లూరి శేఖర్ రావు బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు,అడవి మల్లెల గ్రామాభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చేరడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గుంట్రు నాగరాజు,జొన్నలగడ్డ నాగేశ్వరరావు,పూజల ఉమామహేశ్వరరావు,షేక్ కమల్ పాషా,ఉల్లి రవి,పొనమల తిరుమల రాజు తదితరులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రంగం బంజార గ్రామపంచాయతీ,సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ఏకగ్రీవం..

**కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల సమన్వయంతో పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం..**



**ఖమ్మం,డిసెంబర్09 (సూర్యరేఖ) :** తల్లాడ మండలం పరిధిలోని రంగంబంజార గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్, ఎన్నిక ఏకగ్రీవమైంది.కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో మాట్లాడుకొని ఓ నిర్ణయానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. కాంగ్రెస్ సర్పంచ్ గా దేవరపల్లి శ్రీనివాసరావుకు బీఆర్ఎస్ పార్టీకి ఉపసర్పంచ్ గా బొల్లిగర్ల కృష్ణ పదవిని ఏకగ్రీవం చేసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఎనిమిది వార్డులు ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి నాలుగు,బీఆర్ఎస్ పార్టీకి నాలుగు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ,బీఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో వ్యవహరించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.ఏకగ్రీవం అయితే గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉండటంతో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇరు పార్టీల నాయకులు మాట్లాడుకుని ఒప్పందానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విక్కీ కౌశల్‌కు జోడీగా దీపికా పదుకొణె? 'మహావతార్'లో పవర్ ఫుల్ రోల్!

బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణె తాజాగా మరో బంపరాఫర్ దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే షారుఖ్ ఖాన్‌తో కింగ్ సినిమాతో పాటు అల్లు అర్జున్‌తో కలిసి అట్లీ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తుంది ఈ భామ. అయితే ఈ రెండు సినిమాలు కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో దీపిక భాగం కాబోతున్నట్లు సమాచారం. 'స్త్రీ 2' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకుడు అమర్ కౌశిక్ బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్‌తో కలిసి 'మహావతార్' అనే చిత్రాన్ని రూపొందించబోతున్న విషయం తెలిసిందే. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాలో కథానాయికగా దీపికాను తీసుకోబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి సంప్రదింపులు జరుపగా దీపికా కూడా ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. పరశురాముడి జీవిత కథ ఆధారంగా రూపొందనున్న ఈ ప్రాజెక్ట్‌లో దీపికా పదుకొణె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, ఆ పాత్రకు ఆమె వంద శాతం న్యాయం చేయగలరని చిత్ర యూనిట్ బలంగా విశ్వసిస్తోందట. అందుకే ఆమెను తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన దర్శకుడు అమర్ కౌశిక్, ఇప్పటికే ఆరు నెలల నుంచి ఈ ప్రాజెక్ట్ ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, ఇది తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైన సినిమా అవుతుందని పేర్కొన్నారు.

# అఫీషియల్.. అఖండ 2 రిలీజ్ డేట్ ఫిక్స్

కొన్ని గంటల్లో రిలీజ్ కావాల్సిన అఖండ 2.. గత గురువారం అనూహ్యంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. అఖండ 2 నిర్మాతలకు ఈరోస్ సంస్థతో ఉన్న ఫైనాన్స్ వివాదం కోర్టుకు వెళ్లడంతో చివరి నిమిషంలో సినిమా ఆగిపోయింది. దీంతో కొత్త రిలీజ్ డేట్‌పై రకరకాల పుకార్లు చక్కర్లు కొట్టాయి. దీంతో తాజాగా నిర్మాత సంస్థ సినిమా విడుదల తేదిని ప్రకటించింది. అభిమానులు కోరుకున్నట్లుగానే ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ మేరకు నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటన చేసింది. రిలీజ్‌కి ఒక్క రోజు ముందు అంటే డిసెంబర్ 11న ప్రీమియర్స్ కూడా పడనున్నాయి. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సంయుక్త హీరోయిన్‌గా నటించగా.. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషించాడు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మించారు. బాలయ్య చిన్న కుమార్తె తేజస్విని సహ నిర్మాతగా వ్యవహరించారు.





# మహేష్ బాబుకి జక్కన్న టార్చర్ స్టార్ట్

## 'వారణాసి' కోసం ఏకంగా 5 గెటప్స్!

టాలీవుడ్‌లో రాజమౌళితో సినిమా చేయాలని కోరుకోని హీరో ఉండరు. ఆయన సినిమాలు అంటే గ్లోబల్ రేంజ్, అంతర్జాతీయ గుర్తింపు గ్యారంటీ. అయితే ఆ క్రేజ్ వెనుక ఉన్న కఠినమైన క ృషి గురించి ఇండస్ట్రీకి బాగా తెలుసు. పర్ఫెక్షన్ కోసం నటీనటులను పిండేయడమే జక్కన్న స్టైల్. ఇదే విషయాన్ని గతంలో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్ సరదాగా పలుమార్లు చెప్పిన సందరాలేు ఉన్నాయి. ఇప్పుడు అదే దశలోకి సూపర్ స్టార్ మహేష్ బాబు అడుగుపెడుతున్నారు. రాజమౌళి%--%మహేష్ బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న 'వారణాసి' సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది మహేష్ కెరీర్‌లోనే కాకుండా రాజమౌళి ఫిల్మోగ్రఫీలో కూడా మరో భారీ ప్రాజెక్ట్‌గా తయారవుతోంది. ఇప్పటికే బయటికొచ్చిన సమాచారం ప్రకారం, మహేష్ బాబు ఈ సినిమాలో ఏకంగా 5 విభిన్న అవతారాల్లో కనిపించబోతున్నారట. అందులో రాముడు, రుద్రుడు కీలక పాత్రలుగా ఉండగా, మిగిలిన మూడు పాత్రలు కూడా కథకు ముఖ్యమైన వేరియేషన్స్ అన్న టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఇన్నేళ్ల కెరీర్‌లో మహేష్ బాబు ద్విపాత్రాభినయం కూడా చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఒక్కసారిగా ఐదు పాత్రలు అంటే ఇది చిన్న విషయం కాదు. ప్రతి పాత్రకు భిన్నమైన బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. వాయిస్ మాడ్యులేషన్, మైండ్‌సెట్, ఎమోషనల్ రేంజ్ ఇవి అన్నింటినీ పర్ఫెక్ట్‌గా చేయాల్సి వస్తోంది. రాజమౌళి ఒకే సీన్ కోసం వంద టేకులు తీస్తారనే విషయాన్ని ఇండస్ట్రీ బాగా తెలుసు. ఇప్పుడు ఐదు పాత్రలు ఉంటే మహేష్ బాబు పడాల్సిన కష్టం ఎలా ఉంటుందో అని మహేష్ ఫ్యాన్స్ ముచ్చటించుకుంటున్నారు. ముఖ్యంగా ఈ గెటప్స్ కోసం మహేష్ శారీరకంగా కూడా పలు మార్పులు చేసుకుంటున్నారు. రుద్ర లుక్ కోసం జుట్టు పెంచడం, మసిల్స్ పెంచి కొత్త లుక్‌లో కన్పించడం, రాముడి పాత్ర కోసం స్లిమ్ లుక్‌లోకి మారడం, ఇంకా మిగిలిన పాత్రల కోసం ఎంత కష్టం పడాల్సి వస్తుందని అంటున్నారు. సుమారు ?1000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న 'వారణాసి'పై ప్రపంచవ్యాప్తంగా ద ృష్టి పడింది. అందుకే రాజమౌళి ఒక్క విషయంలో కూడా రాజీ పడడం లేదు. మహేష్ బాబు కూడా దర్శకుడు చెప్పిన ఒక్క సూచనను కూడా మిస్ కాకుండా అమలు చేస్తున్నారట. మహేష్ బాబు చేస్తున్న ఈ ఐదు గెటప్స్ కథలో ఏ విధంగా మేజర్ ఇంపాక్ట్ చూపిస్తాయి?ఈ పాత్రల వెనుక రాజమౌళి ఏ మ్యాజిక్ దాచిపెట్టాడు? అన్నది తెలుసుకోవాలంటే మాత్రం ప్రేక్షకులంతా కొంతకాలం ఆగాల్సిందే.






## మగాళ్లను మొక్కుకుంటూ కాదు తొక్కుకుంటూ పోతాం.. నయా లుక్‌తో హైప్ పెంచుతోన్న పురుష టీం

టైటిల్‌తో ప్రేక్షకుల అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది పురుష (%ాబతీబంప్తుష్ట్రు%) టీం. ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది.. అంటూ అందరి ఫోకస్ తనవైపు తిప్పుకుంటున్నాడు పవన్ కళ్యాణ్. వీరు వులవల డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది. స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరుగని పోరాటం.. అంటూ ఇప్పటికే రిలీజ్ చేసిన లుక్స్ నెట్టింట హైప్ క్రియేట్ చేస్తున్నాయి. మేకర్స్ ఇప్పుడు పురుష ప్రాజెక్ట్ నుంచి మరో పోస్టర్‌ను షేర్ చేశారు. ఆమె రూల్.. ఆమె పవర్.. క్షమాపణలు లేవు.. మగాళ్లను మొక్కుకుంటూ కాదు తొక్కు కుంటూ పోతాం.. రివర్స్ మోడ్ ఆన్ అయింది.. మహిళలు అన్‌స్టాపబుల్ అంటూ రిలీజ్ చేసిన తాజా లుక్‌లో లేడీ పాదం ముగ్గురు మగాళ్లు భయానక పరిస్థితిలో ఉన్నట్టుగా కనిపిస్తున్నారు. తాజా లుక్ పురుష సినిమాపై మరింత ఆసక్తిని పెంచేస్తుంది.

బ్రహ్మచారి భర్తగా మారిన తర్వాత..

పవన్ కల్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ డిఫరెంట్ అవతారాల్లో కనిపిస్తూ ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అంటున్నారు. బ్రహ్మచారి భర్త కావాలని నిర?యించుకున్న తర్వాత జీవితం యుద్ధ భూమిగా మారుతుంది.. అంటూ ఇప్పటికే షేర్ చేసిన పోస్టర్లలో పవన్ కల్యాణ్ యుద్ధ వీరుడి గెటప్‌లో కనిపిస్తుంటే.. కసిరెడ్డి కసిరెడ్డి రాజ్‌కుమార్ స్పైడర్ మ్యాన్‌గా, సప్తగిరి దేవదూతను తలపించే గెటప్‌లో కనిపిస్తున్నారు. ఒకరి డ్రెస్‌పై ఎగిరి పక్షి బొమ్మ కనిపిస్తుంటే.. మరొకరి చాతిపై లవ్ సింబర్.. ఇంకొకరిపై కత్తెర సింబల్ కనిపిస్తున్నాయి. మొత్తానికి బ్రహ్మచారి భర్తగా మారిన తర్వాత కదనరంగంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన లుక్స్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల కోటేశ్వర రావు నిర్మిస్తున్నారు. కామెడీ జోనర్‌లో వస్తోన్న వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్, అనంత్ శ్రీరామ్, రాజీవ్ కనకాల, పమ్మి సాయి, మిర్చి కిరణ్, గబిరాక్, అనైరా గుప్తా, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైష?వి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,